# మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌ని కలిసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**జగిత్యాల టౌన్, జూన్ 11,(ప్రజాజ్యోతి)** తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ లో మంత్రి గా ప్రమాణ స్వీకారం చేసి జగిత్యాల జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు మొదటిసారి రాగా మొక్కను అందజేసి,గజమాల తో ఘన స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తో పాటు కోరుట్ల కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడినర్సింగరావు, నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,వివిధ కుల సంఘాల నాయకులు,ఉద్యోగ సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.


జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల -పెద్దపల్లి

గురువారం 12-6-2025 పేజీలు : 6




# బడి గంట మోగింది



కరీంనగర్ జూన్ 11 : ఆట..పాటలకు ఇక సెలవు... వేసవి సెలవులతో ఇన్నాళ్లు ఎంజాయ్ చేసిన పిల్లలు ఇకపై పుస్తకాలతో కుస్తీ పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ప్రభుత్వ పాఠశాలలకు పూర్వవైభవం తెచ్చేందుకు ఇప్పటికే బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించి బడీడు, బడిమానేసిన పిల్లలను, కొత్త విద్యార్థులను చేర్పించే పనిలో ఉపాధ్యాయులు నిమగ్నమయ్యారు. మరోవైపు ప్రైవేట్ పాఠశాలల్లో జూన్ 1 నుంచి ప్రవేశాలు తీసుకుంటున్నారు. ప్రతియేడు మాదిరిగానే ఈ విద్యాసంవత్సరంలోనూ జూన్ 11 వరకు వేసవి సెలవును ప్రకటించిన ప్రభుత్వం 12వ తేదీ గురువారం నుంచి పాఠశాలల పునః ప్రారంభించాలని ఆదేశించింది. దీంతో గురువారం నుంచి ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు తెరుచుకోనున్నాయి. ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, ప్రాథమికోన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి 4.15 వరకు పనిచేస్తాయి. ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 వరకు హైస్కూల్స్ పనివేళలుగా ప్రభుత్వం ప్రకటించింది.



## మంత్రిగా తొలిసారి జగిత్యాలకు వచ్చిన

# అడ్లూరి లక్ష్మణ్ కుమార్

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా సన్మానం

జగిత్యాల టౌన్,జూన్ 11, (ప్రజాజ్యోతి) తెలంగాణ రాష్ట్ర కేబినెట్ మంత్రి ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మొట్టమొదటిసారిగా జగిత్యాలకు వచ్చిన అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ కి మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికాయి.మాజీ మంత్రి జీవన్ రెడ్డి పిలుపు మేరకు మొదటిసారిగా జగిత్యాలకు వచ్చిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికేందుకు జగిత్యాల జిల్లాలోని నలుమూలల నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు తరలివచ్చారు.జగిత్యాల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాల ఏర్పాటు తో పండుగ వాతావరణం నెలకొంది.స్థానిక ఇందిరా భవన్ నుండీ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జెండాలు పట్టుకొని బైక్ ర్యాలీ నిర్వహిస్తూ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఘన స్వాగతం పలికారు. బైక్ ర్యాలీతో పట్టణంలోని టౌన్ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు.కార్యకర్తలు టపాసులు పేల్చి, సంబురాలు నిర్వహించారు.డీజె పాటలు. కార్యకర్తల నినాదాలు. వందలాది బైక్ లతో భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి ఆడ్లూరీ లక్ష్మణ్ కుమార్ రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఓపెన్ టాప్ జీప్ లో జీవన్ రెడ్డి, జువ్వాడి నర్సింగ్ రావుపాటు కాంగ్రెస్ నాయకులతో కలిసి, ప్రజలకు అభివాదం చేస్తూ, ర్యాలీ లో పాల్గొన్నారు.పాత బస్టాండ్ లోని ఇందిరాగాంధీ విగ్రహానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జీవన్ రెడ్డి తో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం తహసీల్ చౌరస్తా లోని అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు.అనంతరం టౌన్ హాల్ లో మాజీ మంత్రి జీవన్ రెడ్డి ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమానికి వందలాది మంది తరలివచ్చి, మంత్రి అడ్లూరి లక్ష్మణ కుమార్ ను శాలువాలతో సన్మానించారు.మొదటి సరిగా జగిత్యాలకు వచ్చిన కేబినెట్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను సన్మానించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పోటీ పడ్డారు.



# టీఎస్ యుటిఎఫ్ బడిబాట ప్రచార ర్యాలీ

**-విద్యార్థుల నమోదు పెంపే లక్ష్యం- యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**చొప్పదండి, జూన్ 11(ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదుపెంచడమే లక్ష్యంగా టీఎస్ యుటిఎఫ్ ఆధ్వర్యంలో మే 25 నుండి రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల ప్రత్యేకతలపై కరపత్రాన్ని ముద్రించి నిర్వహిస్తున్న బడిబాట ప్రచార ర్యాలీ కార్యక్రమాన్ని అర్నకొండ గ్రామంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్,మండల శాఖ అధ్యక్షులు ఎల్లయ్య ఆధ్వర్యంలోనిర్వహించారు.జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన,గుణాత్మక బోధన అందించబడుతుందన్నారు. ఐ ఎఫ్ పి ద్వారా డిజిటల్ బోధన,చదువులోవెనుకబడిన విద్యార్థులకు సులువుగా నేర్చుకునేందుకై ఏఐ ఆధారిత బోధన సైతం ప్రభుత్వం అందుబాటులోకితెచ్చిందన్నారు.విద్యార్థుల్లో పరిశోధనాత్మక తృష్ణ పెంచి యువ శాస్త్రవేత్తలను తయారు చేయాలనే లక్ష్యంతో అటల్ టింకరింగ్ ల్యాబులు విద్యార్థులకు అందుబాటులోకి తెచ్చిందన్నారు.విజ్ఞాన భాండాగారాలైన లైబ్రరీ పుస్తకాలకు,గెలుపును స్వీకరించి- ఓటములను అధిగమించేందుకుఉపయోగపడే ఆటలకు ప్రత్యేక గ్రాంట్లును



ప్రభుత్వాలు మంజూరు చేస్తున్నాయన్నారు. వీటితోపాటు ఉచిత పాఠ్యపుస్తకాలు,ఉచిత యూనిఫామ్ లు,ఉచిత పౌష్టిక మధ్యాహ్న భోజనాన్ని అందిస్తూ తల్లిదండ్రులపై ఆర్థిక భారాన్ని,ట్యూషన్ ఫీజు భారాన్ని తగ్గించేందుకై ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని,అందువల్ల తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని తల్లిదండ్రులను కోరారు.

# 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా బిజెపి వేడుకలు

**చొప్పదండి, జూన్ 11 (ప్రజా జ్యోతి):**
భారతీయ జనతా పార్టీ చొప్పదండి పట్టణ శాఖ అధ్యక్షులు చిల్ల శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో 11సంవత్సరాలు మోడీ ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భంగా వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గుజ్జ శ్రీనివాస్ రావు హాజరయ్యారు. ఈసందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర, జిల్లా పార్టీ ఆదేశాల మేరకు పార్టీ ఇచ్చిన కార్యక్రమాలు ప్రతి బూత్ లో నిర్వహించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, మాజీ పట్టణఅధ్యక్షులుబత్తినిప్రశాంత్,మాజీఅధ్యక్షులు,కౌన్సెలర్రాజన్న లరాజు,జిల్లాకౌన్సల్మెంబర్గుండేటిశివశెంకర్,మంచికట్లమల్లేష్,



గుర్రంసమరసింహారెడ్డి,జిట్టాకుమార్,చల్లాఅనూష్,వడ్లూరిసుధాకర్,రామకృష్ణ,కళ్యాణ్,ప్రశాంత్,ఆదిత్య,ప్రదీప్,గంగారాం,పవన్,మహేందర్,సాయి,కార్యకర్తలు హాజరయ్యారు.

# పోగొట్టుకున్న మూడు సెల్ ఫోన్లు అప్పగింత

**కరీంనగర్ క్రైం,జూన్ 11,ప్రజాజ్యోతి:**
ముగ్గురు వ్యక్తులు వివిధ ప్రాంతాల్లో పోగొట్టుకున్న 3 సెల్ ఫోన్లను కరీంనగర్ రూరల్ పోలీసులు కనిపెట్టి బుధవారం బాధితులకు అప్పగించారు,ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ సీఐ ఏ.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ హుస్నాబాద్ గ్రామానికి చెందిన పెండోత లక్ష్మి,భగత్ నగర్ కి చెందిన వంశీ కృష్ణ,కొత్తపల్లి కి చెందిన కనకం దామోదర్ తమ ఫోన్లు పోగొట్టుకోగా వారి ఫోన్లను ఆధునిక సాంకేతికతతో కనిపెట్టి రికవరీ చేసి





అందజేసినట్లు తెలిపారు,సిఈఐఆర్ ఆధునిక సాంకేతికతను వినియోగించి పోగొట్టుకున్న ఫోన్లను గుర్తించవచ్చు అని,దీనివల్ల వ్యక్తిగత సమాచార భద్రత కూడా ఉంటుందన్నారు.మన వివరాలు నమోదు చేసి లాక్ చేయవచ్చని మొబైల్ దొరికిన తర్వాత అన్ లాక్ చేసుకునే సౌలభ్యం కూడా ఉంటుందన్నారు.ఫోన్లను కనిపెట్టడంలో విశేషంగా కృషి చేసిన కానిస్టేబుల్ విశ్వతేజను సీఐ అభినందించారు.



# ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి ఇవ్వాలి

**కొనరావుపేట:జూన్. (ప్రజా జ్యోతి):**
ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కు రాష్ట్ర కేబినెట్లో మంత్రి పదవి ఇవ్వాలని కోనరావుపేట మండల మున్నూరు కాపు సంఘం మండల అధ్యక్షులు కచ్చకాయల బాలరాజు కోరారు. గురువారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామంలో ఆయన మాట్లాడుతూ....మున్నూరు కాపులకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉండాలని,కాంగ్రెస్ పార్టీ గెలవడంలో ముఖ్య పాత్ర పోషించిన మా మున్నూరు కాపు సామాజిక వర్గానికి అన్యాయం చేయడం సమంజషం కాదన్నారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు మంత్రి పదవి ఇస్తా అని మున్నూరు కాపు సబ్బండ వర్గాలు ఆశాజనకంగా ఉన్నాయనీ, మంత్రి పదవి ఇవ్వకుండా సీఎం నిరోత్సాహ పరిచారన్నారు.ఇప్పటికైన పునరాలోచన చేసి ఆదికి మంత్రి పదవి ఇవ్వాలని కోరారు.

# ఎంపీ వంశీకృష్ణ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



**సుల్తానాబాద్ జూన్ 11 (ప్రజా జ్యోతి):**
పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ బుధవారం సుల్తానాబాద్ పట్టణం మీదుగా వెళుతున్న సందర్భంగా పెద్దపెల్లి జిల్లా ఐఎన్టీయూసీ, వైస్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నీరటి శంకర్ ఆధ్వర్యంలో ఎంపీ వంశీకృష్ణ కు స్వాగతం పలుకుతూ శాలువాతో సన్మానం చేసి పూలమాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. చెన్నూరు శాసనసభ్యులు మాజీ ఎంపీ గడ్డం వివేక్ వెంకటస్వామి కి మంత్రి పదవి రావడం పట్ల ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్, ఎండి ముస్తఫా, నన్ను, కనుకుంట్ల శ్రీనివాస్, చొప్పరి రాజలింగు, మల్యాల కరుణాకర్, చొప్పరి వెంకటేష్, స్వామి, కిరణ్, సాయి, అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


# గ్రామాలలో రెవెన్యూ సదస్సులకు విశేష స్పందన




**వీణవంక జూన్ 11: (ప్రజాజ్యోతి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం రైతులకు ఎంతో ఉపయోగకరంగా తయారయింది.ఈ రోజు వీణవంక మండలంలోని ఘన్ముక్ల గ్రామంలో జరిగిన రెవెన్యూ సదస్సుల్లో ప్రజల నుంచి విశేష స్పందన వచ్చింది.మిస్సింగ్ సర్వే నెంబర్,వారసత్వం పట్టా,రికార్డులో తప్పులు సవరణ,తదితర భూ సమస్యల పరిష్కరించేందుకు ప్రభుత్వం తీసుకున్న కొత్త చట్టం ద్వారా రైతులు మేలు జరిగేందుకు రెవెన్యూ సదస్సులను ఏర్పాటు చేసి రెవెన్యూ అధికారులు దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రజిత,డిప్యూటీ తహశీల్దార్ నిజాముద్దీన్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ రవీందర్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు నాణ్యమైన భోజనం అందించాలి

**వీణవంక జూన్ 11: (ప్రజాజ్యోతి):**
వీణవంక మండల కేంద్రంలో మండలంలోని అన్ని పాఠశాలల యొక్క ప్రధానోపాధ్యాయులకు, మరియు మధ్యాహ్న భోజన వర్కర్లకు స్కావెంజర్లకు ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎస్ శోభారాణి మాట్లాడుతూ, మధ్యాహ్న భోజనాన్ని తయారు చేసేటప్పుడు సుచి శుభ్రత పాటించాలని, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. స్కావెంజర్లను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల యొక్క పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచి వర్షాకాలంలో వచ్చేటువంటి వ్యాధుల నుండి రక్షించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు మరియు స్కావెంజర్లు పాల్గొన్నారు.



## విద్యార్థుల బస్ పాస్ చార్జీల పెంపు ఉపసంహరించుకోవాలి

**విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలి**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి డిమాండ్**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ విద్యార్థుల బస్ పాస్ చార్జీలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలనీ, బుధవారం ఏఐఎస్ఎఫ్ కరీంనగర్ జిల్లా సమితి ఆధ్వర్యంలో జిల్లా రీజినల్ మేనేజర్ (%=వీ%) బి. రాజు గారికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రామారపు వెంకటేష్ మచ్చ రమేష్ లు మాట్లాడుతూ.తెలంగాణ రాష్ట్రంలోని 10లక్షలకు పైగా పేద,మధ్యతరగతి, గ్రామీణ ప్రాంత విద్యార్థులు చదువుకోవడానికి ఆర్టీసీ బస్సుల ద్వారా పట్టణాలకు వెళ్తుంటారని ఈ చార్జీల పెంపు ద్వారా వారిపై పెను భారం పడుతుందని ఆర్టీసీ యాజమాన్యం నెలకు రూ .400 ఉన్న బస్ పాస్ చార్జీని రూ.600 కు పెంచుతూ 3నెలల ప్యాకేజీని రూ.1200 నుంచి రూ.1800 పెంచుతూ 20% పైగా చార్జీలను పెంచి పేద మధ్యతరగతి విద్యార్థులపై ఆర్థిక భారం మోపారని, ప్రభుత్వం విద్యార్థులకు ఇప్పటికే ఇవ్వాల్సిన స్కాలర్షిప్లను ఇవ్వకుండా ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తూ ఇప్పుడు బస్ పాస్ చార్జీలను పెంచడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం పెరిగిన ధరలకు అనుగుణంగా బస్సు చార్జీల పెంచినమంటే అదే విధంగా విద్యార్థులకు ఇచ్చే స్కాలర్షిప్లను కూడా పెంచాలని, ఆర్టీసీలో విద్యార్థులందరికీ ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని పెంచిన 20 శాతం బస్సు చార్జీల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు కేషబోయిన రాము యాదవ్, నగర నాయకులు పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## కనగర్తిలో బడిబాట నిర్వహిస్తున్న అంగన్వాడీ టీచర్లు



**కోనరావుపేట:జూన్.11(ప్రజాజ్యోతి):** మండలంలోని కనగర్తి అంగన్వాడీ కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో రెండున్నర సంవత్సరముల పిల్లలను నమోదు చేసుకున్నారు.ఐదు సంవత్సరాల పిల్లల్ని ప్రైమరీ స్కూల్లో జాయిన్ చేశారు. ఈకార్యక్రమంలో తల్లులతో సమావేశాన్ని నిర్వహించి ప్రీస్కూల్ యొక్కప్రాముఖ్యత గురించి వారికి అవగాహన కల్పించారు అలాగే తల్లులతో,పిల్లలతో ర్యాలీ నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి చిన్నారులను అంగన్వాడీకేంద్రానికి పంపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కనుకమ్మ,అంగన్వాడీ టీచర్లు మధుర, శోభ ఆశా కార్యకర్తలు, వివో. గర్భవతులు .పిల్లలు, తల్లులు పాల్గొన్నారు.

## కనుల పండువగా పల్లకి, ఉయ్యాల సేవ సహస్ర దీపారాధన

**పల్లకి సేవ,సహస్ర దీపారాధన, విశేష హారతులు**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి):** ఏరువాక ( జ్యేష్ఠ ) పౌర్ణమి సందర్భంగా బుధవారం కరీంనగర్ నగునూర్లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో దుర్గాభవానీ అమ్మవారికి ఆలయ ధర్మాధికారి,వేదపండితులు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి పల్లకి సేవ, ఉయ్యాల సేవ, సహస్ర దీపారాధన పూజలు ఆలయ పూజారులు నిర్వహించారు.. ఈ పూజల్లో ఆలయ కమిటి బాధ్యులు వంగల లక్ష్మన్, వేములవాడ ద్రోణాచారితోపాటు భక్తులు పాల్గొన్నారు.

## మంచినీటి పైపు లైన్ లీకేజ్ తో ఇబ్బందులు



**చొప్పదండి, జూన్ 11(ప్రజా జ్యోతి):** చొప్పదండి మున్సిపాలిటీ 6వ వార్డ్ పాత వెదురుగట్ట దారిలో మంచి నీటి పైప్ లైన్ లికేజ్ అయి దాదాపు రెండు నెలలు దాటిన ఎవరూ పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యను వార్డ్ లోని సభ్యులు పలు మార్లు మున్సిపాలిటీ కమిషనర్, సిబ్బందికీ తెలియజేసినప్పటికి ఫలితం లేకపోయిందన్నారు.ఈ పైప్ లైన్ లికేజి ద్వారా నీటి సరఫరా ప్రతి గృహానికి అంతరాయం జరుగుతుందని, అదేవిధంగా లికేజి ద్వారా వచ్చిన నీరు దారిపై నిలవడం తో వచ్చివెళ్లే ప్రయాణికులకు ఇబ్బంది కరంగా మారిందన్నారు.

## ప్రభుత్వ పథకాలు ప్రతి మహిళకూ చేరేలా చూడాలి

**పదాధికారుల శిక్షణ సమావేశంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**కరీంనగర్ బ్యూరో, జూన్ 11, (ప్రజాజ్యోతి):** స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం నుండి వస్తున్న వివిధ రకాల పథకాలు ప్రతి మహిళకూ చేరేలా గ్రామ సంఘం పదాధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.తిమ్మాపూర్ మండలంలో నూతనంగా ఎన్నికైన గ్రామైక్య సంఘం అధ్యక్షులు, కార్యదర్శులు, కోశాధికారులకు తిమ్మాపూర్ ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం శిక్షణ ఇచ్చారు.ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పదాధికారుల ఉద్దేశించి మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల్లో నిర్ణీత సభ్యుల కంటే తక్కువ సంఖ్య లేకుండా చూడాలని సూచించారు. దివ్యాంగులకు, 60 నుండి 65 సంవత్సరాల లోపు వృద్ధ మహిళలకు ప్రత్యేక సంఘాలు ఏర్పాటు చేయాలని సూచించారు. వృద్ధులను, దివ్యాంగులను కూడా సభ్యులుగా చేర్చుకునే బాధ్యత వి.ఓ లపై ఉందన్నారు.మహిళా సంఘం అంటే ఒక నమ్మకమని, ఎట్టి పరిస్థితుల్లోనూ అవినీతికి తావివ్వకూడదని సూచించారు. పదవ తరగతి పూర్తి చేయని సభ్యులు ఎవరైనా ఉంటే ఓపెన్ స్కూల్లో చేరి పరీక్షలు రాయాలని సూచించారు. ప్రతి సభ్యురాలు బుక్ కీపింగ్, అకౌంటింగ్ వంటి వాటిపై అవగాహన కలిగి ఉండాలని, సంఘాల్లోని ఖాతా పుస్తకాలను ప్రతి ఒక్కరూ పరిశీలించాలని అన్నారు. జిల్లాలో కేవలం 40 ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలు మాత్రమే ఉండగా వాటి సంఖ్యను 150 దాకా పెంచినట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ, ఇందిరా మహిళా శక్తి వంటి కార్యక్రమాల ద్వారా మహిళల ఆర్థిక సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. సభ్యులు తమ పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రాల్లో, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విజయ్ కుమార్, ఏపీఎం రామ్మోహన్ పాల్గొన్నారు.

## ప్రజా పాలనలో అట్టడుగు వర్గాలకు ప్రాతినిధ్యం

**-ముగ్గురికి మంత్రివర్గంలో చోటు కల్పించడం పట్ల హర్షం.- మల్లికార్జున కార్గేకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు.**

**- ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు న్యాతరి శ్యాంసుందర్.**



**సుల్తానాబాద్, జూన్ 11(ప్రజా జ్యోతి):** 11 కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాల పేదల పార్టీ అన్ని సామాజిక వర్గాలను కలుపుకొని పోయే ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని మరోసారి స్పష్టం అయ్యిందని అందుకు నిదర్శనమే మంత్రివర్గంలో ముగ్గురికి చోటు దొరకడం అని ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులున్యాతరి శ్యాంసుందర్ అన్నారు. బుధవారం శ్యాంసుందర్ విలేకరులతో మాట్లాడుతూ అన్ని సామాజిక వర్గాలకు న్యాయం చేసింది కేవలం కాంగ్రెస్ పార్టీ ఒక్కటేనన్నారు. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గంలో బిసి ముదిరాజ్ నుండి వాకిటి శ్రీహరికి మాల సామాజిక వర్గం నుండి గడ్డం వివేక్ వెంకటస్వామికి మాదిగ సామాజిక వర్గం నుండి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రివర్గంలో చోటు కల్పించడం ఇందుకునిదర్శనం అన్నారు. గత బి ఆర్ఎస్ ప్రభుత్వం అట్టడుగు వర్గాలను విస్మరించిందని ఎస్సీ మాదిగ సామాజిక వర్గం నుండి రాజయ్యకు మంత్రివర్గంలో చోటు కల్పించి ఏదో కారణం చూపెట్టి తొలగించడం జరిగిందన్నారు. కానీ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ఎస్సీ సామాజిక మాలవర్గం నుండి ఇద్దరికీ మాదిగ వర్గం నుండి ఇద్దరికి మంత్రివర్గంలో చోటు కల్పించి కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని చాటుకుందని శ్యాంసుందర్ స్పష్టం చేశారు. మంత్రివర్గంలో చోటు కల్పించినందుకు జాతీయ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జి మీనాక్షి నటరాజన్ కు శ్యాంసుందర్ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణ శాతం పెంపు

**మండల విద్యాధికారి సిరిమల మహేష్**

**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 11:** ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం అత్యధిక పెరిగిందని ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పనిచేస్తున్నాయని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్య బోధన చేయించాలని మండల విద్యాధికారి సిరిమల మహేష్ సూచించారు కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల ఎంఆర్సి భవన్ రోడ్ బుధవారం రోజున ఉపాధ్యాయులు మధ్యాహ్నం భోజన కార్మికులు స్కావెంజర్లతో ఏర్పాటు చేసిన వేరువేరు సమావేశాల్లో ఆయన మాట్లాడారు విద్యా బోధనపై పలు సూచనలు ఇచ్చారు డిఆర్పీలు ఈర్ల సమ్మయ్య అత్తె రాజారాం ప్రధానోపాధ్యాయులు నరెడ్ల సునీత కోటేశ్వరరావు బండి ప్రభాకర్ ఎం ఆర్ సి లు సదయ్య స్వప్న రాజేందర్ సీఆర్పీలు ఉపాధ్యాయ బృందం మధ్యాహ్న భోజనం వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## జూన్ 18న జాబ్ మేళా నిర్వహణ

**......జిల్లా ఉపాధి అధికారి వై.తిరుపతిరావు.**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి) , జూన్ -11:** జల్లాలోని నిరుద్యోగ యువకులకు వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ లో ఉద్యోగాలు కల్పించుటకు జూన్ 18న బుధవారం రోజున రూమ్ నెంబర్ 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా ఉపాధి కార్యాలయం లో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి వై. తిరుపతి రావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిసి మోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్ హైదరాబాద్ సంస్థలో 60 ఈవి సర్వీస్ టెక్నిషియన్, ఆటోమేటివ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని, పోస్టులకు 10వ తరగతి , ఐటిఐ/ డిప్లమా, డీగ్రీ ఉత్తీర్ణత సాధించిన వారు అర్హులని, వీరి వయస్సు 18-30 లోపు ఉండాలని, వీరికి వేతనం 12 నుంచి 15 వేల రూపాయల మధ్య ఉంటుందని తెలిపారు. ఆసక్తి ఉన్నవారు జూన్ 18 ఉదయం 11 గంటల సర్టిఫికేట్స్ జిరాక్స్ లతో రూమ్ నెంబర్. 225 నూతన కలెక్టర్ భవన సముదాయంలో, పెద్దకాల్వల పెద్దపల్లి మొదటి అంతస్థులో వచ్చి తమ పేరు నమోదు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7729992061, 924626743 నందు సంప్రదించాలని తెలిపారు.

## స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలి

**మున్సిపల్ కమిషనర్ మమ్మద్ నియాజ్**




**సుల్తానాబాద్ జూన్ 11 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ పరిధిలోని ప్రతి కాలనీలు స్వచ్ఛ కాలనీలుగా తీర్చిదిద్దేందుకు ప్రజలు సహకరించాలని సుల్తానాబాద్ మున్సిపల్ కమీషనర్ మమ్మద్ నియాజ్ పేర్కొన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డు( సుగులాంపల్లి (శ్రీరాములపల్లి )లో 100 రోజుల ప్రణాళికలో భాగంగా సానిటేషన్, మిషన్ భగీరథ మంచినీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, స్వచ్ఛత పై తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రజలందరూ కాలనీలను పరిశుభ్రంగా చూసుకుంటే ఎలాంటి రుగ్మతలు దరి చేరవని తద్వారా ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని పేర్కొన్నారు. నిత్యం కాలనీలకు వచ్చే మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలకు విధిగా తడి, పొడి చెత్తను అందించాలని రోడ్లపై మురుగు కాలువలలో వేయవద్దని తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్మిక సిబ్బంది చేస్తున్న శానిటేషన్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ అలిమొద్దీన్,ఏ.ఇ. రాజ్ కుమార్,సంబంధిత వార్డ్ ఆఫీసర్లు, ఆర్పీలు, మంచినీటి సరఫరా సిబ్బంది, శానిటేషన్ సిబ్బందితో పాటు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలి

**.... జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి**






**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ -11:** శిశువులకు పూర్తి స్థాయిలో రోటా సిల్ వ్యాక్సిన్ అందించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి అన్నారు.బుధవారం పెద్దపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, నందు 2 డోసులు కలిగిన రోటాసిల్ వ్యాక్సిన్ వాయిల్ ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జి. అన్న ప్రసన్న కుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మాట్లాడుతూ రోటాసిల్ వ్యాక్సిన్ ను 6 వారాల వయస్సు గల శిశువుకు ఓ.పి.వి. , పెంటా వాలెంట్ యొక్క మొదటి డోసు తో పాటు ఇవ్వాలని అన్నారు. రెండవ డోసు 10 వారాలకు, మూడవ డోసు 14 వారాల వయస్సు గల పిల్లలకు నోటి ద్వారా 2 యం.ఎల్ డోసు ను ఇవ్వాలని అన్నారు. ఈ రోటా సిల్ వ్యాక్సిన్ మూడు డోసులు ఇవ్వాలని, బూస్టర్ డోసు అవసరం లేదని అన్నారు. రోటా వైరస్ సోకిన యెడల చిన్న పిల్లలలో తీవ్ర నీళ్ళ విరోచనాలతో పాటు జ్వరం, వాంతులు,. కొన్ని సార్లు కడుపు నొప్పి కూడా ఉంటుంది. ఈ నీళ్ళ విరోచనాలు అధికంగా కావడం వలన ఆసుపత్రిలో చేర్పవలసిన అవసరం కావచ్చు లేదా మరణం సంభవించవచ్చుని, కావున ఈ వ్యాధి నిరోధక టీకాను తప్పకుండా పిల్లలకు వేయించాలని అన్నారు. పిల్లలకు ఏదైనా సాధారణ అనారోగ్యం అంటే తేలికపాటి జ్వరం, దగ్గు మొదలైనవి ఉన్ననూ ఈ వ్యాక్సిన్ ఇప్పించవచ్చును, శిశువుకు టీకా వేయించక ముందు వేయించిన తరువాత తల్లి పాలు పట్టవచ్చును. ఈ వ్యాక్సిన్ వినియోగం పైన మరియు ఇ-విన్ పోర్టల్ లో నమోదు పైన వైద్య సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరిగినదని అన్నారు. ఈ కార్యక్రమములో డా. బి. కిరణ్ కుమార్, ప్రోగ్రామ్ అధికారి (సి.హెచ్ అండ్ ఐ), డా. స్వాతి భాను, వైద్యాధికారి, అఖిల, వి.సి.సి.ఎమ్ , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహణ

**..జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పీఎం జన్ మాన్ , డి.ఏ.జే.జి.యూ.ఏ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్-11:** జూన్ 20న గిరిజన గ్రామాల్లో స్పెషల్ క్యాంపు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పీఎం జన్ మాన్, డి.ఎ.జే.జి. యూ.ఏ నిర్వహణపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లోని ప్రజలకు ప్రభుత్వ సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం పీఎం జన్ మాన్ (ప్రధానమంత్రి జనజాతి ఆదివాసి న్యాయ్ మహా అభియాన్), డి.ఏ.జే.జి.యూ.ఏ ( దరతి ఆభా జనజాతి గ్రామ ఉత్కర్ష అభియాన్) కార్యక్రమాలను చేపట్టిందని అన్నారు. మన పెద్దపల్లి జిల్లాలో గిరిజనులు అధికంగా ఉన్న బట్టుపల్లి గ్రామాన్ని ఎంపిక చేసుకున్నామని, వీటిలో ప్రజలందరికీ తప్పనిసరిగా ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం, ఆయుష్మాన్ కార్డ్ , రేషన్ కార్డు కిసాన్ కార్డు, ఇతర సదుపాయాలను కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ప్రజలందరికీ ఆధార్ కార్డు, కుల ధ్రువీకరణ పత్రం అందించేందుకు అవసరమైన మీసేవ సెంటర్ తో సహా సంబంధిత గ్రామాలలో జూన్ 20 నాడు క్యాంప్ ఏర్పాటు చేయాలని, అర్హులకు ఎవరికైనా రేషన్ కార్డు లేని పక్షంలో వారిచే దరఖాస్తు చేయించాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో అంగన్ వాడి కేంద్రాలలో టీచర్ హెల్పర్ అందుబాటులో ఉన్నారా లేదా పరిశీలించాలని లేనిపక్షంలో ఖాళీలు భర్తీ చేసేందుకు ప్రతిపాదనలు పంపాలని అన్నారు. 6 సంవత్సరాల లోపు గల పిల్లలకు పౌష్టికాహారం అందుతుందో డబుల్ చేక్ చేయాలని అన్నారు. మిషన్ ఇంద్రధనస్సు కార్యక్రమం క్రింద 100 శాతం టీకాలు వేయించాలని , 102 వాహనాల వినియోగం పరిశీలించాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి నెంబర్ వచ్చేలా చూడాలని అన్నారు. ప్రజలందరికీ జన్ ధన్ యోజన కింద బ్యాంకు ఖాతాలు ఓపెన్ చేయాలని, పీఎం విశ్వకర్మ ముద్ర స్టాండప్ ఇండియా వంటి వివిధ పథకాల కింద స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ కు సూచించారు. 100 రోజుల ఉపాధి హామీ పని అమలు తీరు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. పోడు భూముల కింద పట్టాలు జారీ చేసిన లబ్ధిదారులతో కూడా ఆ రోజు సమావేశం ఏర్పాటు చేసి వారికి ఇందిరా గిరి సౌర జల వికాసం పథకం పై అవగాహన కల్పించాలని అన్నారు. ఈ సమావేశంలో మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కే.సంగీత ,జిల్లా అటవీ అధికారి శివయ్య, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అన్న ప్రసన్న కుమారి, లీడ్ బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణి


**కొనరావుపేట: జూన్.11(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బాదవేణి బాలరాజ్ అన్నారు మండలంలోని మంగళపల్లి గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఊరడి గంగజల కు 23500 చెక్కును అందజేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు మంజూరు చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఇందులో బూత్ అధ్యక్షులు ఔరం



సురేష్ శేఖర్ పరుశరాములు శ్రీనివాస్ మల్లయ్య శేఖర్ వేణు కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఏఓను కలిసిన మిస్టర్ తెలంగాణ

**జగిత్యాల టౌన్,జూన్ 11, (ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన షాదాబ్ హకీమ్‌ను వారి కార్యాలయంలో కలిసి మిస్టర్ తెలంగాణ సయ్యద్ షహ్వార్ పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి అభినందించారు.

## శ్రీ జ్ఞాన ధ్యాన విజ్ఞాన సరస్వతి దేవాలయంలో ఘనంగా వివిధ రకాల అభిషేకాలు

**జగిత్యాల అర్బన్, జూన్11,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లాలోని నూకపెల్లి అర్బన్ కాలనీలో కొలువై ఉన్న చదువుల తల్లి సరస్వతీ మాత ఆలయంలో ఆలయం యొక్క ఏకాదశ (11వ) వార్షికోత్సవం సందర్భంగా 2025 జూన్ 11 గురువారం న వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా మొదటిరోజు అమ్మవారికి పంచామృతలతో, వివిధ రకాల పలాల రసాలతో, సప్తవరణాల కలర్స్ లతో అమ్మవారి మూల విరాట్ కి అభిషేకం ను ఆలయ అర్చకులు కేతారాజు లక్ష్మీ నరసింహ శర్మ,వేద పండితులు రాదా కృష్ణ వార్ల ఆధ్వర్యంలో భక్తుల నడుమ ఘనమగా నిర్వహించారు తదుపరి అమ్మ వారికి పుష్పార్చన చేసి పూల అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు తదుపరి విచ్చేసినటువంటి భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ,ఆలయ సిబ్బంది,చుట్టూ పరిసర ప్రాంత ప్రజలు,జగిత్యాల పట్టణ ప్రజలు పాలుగొన్నారు

## అమ్మ మాట -అంగన్వాడి బాట

**జగిత్యాల,జూన్ 11,(ప్రజాజ్యోతి)**



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా జగిత్యాల రూరల్ మండల పరిధిలోని జాబితాపూర్ గ్రామం అంగన్వాడి 3వ సెంటర్ టీచర్ మొటూరి స్వరూప ఆధ్వర్యంలో పిల్లల తల్లిదండ్రులతో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలో నిర్వహించే విధానం గురించి అవగాహన తల్లుల కమిటీ,గర్భిణీ, బాలింతలు, అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల పేరెంట్స్ ఆధ్వర్యంలో మీటింగ్ నిర్వహించారు. అంగన్వాడీలో పిల్లలకు ప్రీస్కూల్ కార్యక్రమాలు నిర్వహించే విధానం గురించి సూపర్వైజర్ రాజశ్రీ అవగాహన కల్పించారు. ఈ మేరకు పిల్లల మేథో వికాసం,చిన్న పెద్ద కండరాల అభివృద్ధి కలిగించే ఆటలు గురించి పాటల గురించి కథల గురించి తల్లులకు వివరించి మూడేండ్ల పై పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్స్, రాణి, కలావతి జమున, ఆయాలు, ఆశ వర్కర్లు, స్వశక్తి గ్రూప్ మహిళలు మంజుల, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు

**జగిత్యాల టౌన్, జూన్ 11,(ప్రజాజ్యోతి)**



జగిత్యాల జిల్లా కేంద్రం బైపాస్ రోడ్ లోని శ్రీ షిరిడి సాయి మందిరంలో 26వ వార్షిక బ్రహ్మోత్సవాలు బుధవారం రెండవ రోజు ఘనంగా ముగిశాయి. ప్రముఖ జ్యోతిష వాస్తు పౌరాణిక పండితులు శ్రీమాన్ నంబి వేణుగోపాలచార్య కౌశక, కార్యక్రమాలను ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.బ్రహ్మశ్రీ తీగుళ్ల విశు శర్మ ఆలయ అర్చకులు వేణుమాధవాచార్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు డాక్టర్ సతీష్ కుమార్ నాగుల కిషన్ గౌడ్ మారకైలాసం గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ రామ్ కిషన్ రావు,టి రవిచంద్ర,మారుతీ రావు, మానల కిషన్, పురుషోత్తం రావు,వి, రాజన్న సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం భక్తులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ నూతన మంత్రులకు శుభాకాంక్షలు

# తెలిపిన కోరుట్ల అంబేద్కర్ సంఘాల నాయకులు

**కోరుట్ల జూన్ 11 ప్రజాజ్యోతి ప్రతినిధి**

రాష్ట్ర ప్రభుత్వం మంత్రి వర్గ విస్తరణలో భాగంగా ధర్మపురి ఎమ్మెల్యే,విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్, చెన్నూరు ఎమ్మెల్యే జి వివేక్ వెంకటస్వామి లను కేబినెట్ మంత్రులు గా నియామించడాన్ని స్వాగతిస్తు కోరుట్ల అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు.బుధవారం కోరుట్ల పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మంత్రి వర్గంలో సముచిత స్థానం కల్పించిదని ఇక రాజ్యాంగం ప్రకారం అందవల్సిన ఫలాలు ముఖ్యంగా ఎస్సీ వర్గీకరణ ప్రకారం దళితులలోని అన్ని వర్గాలకు ఫలాలు అందేలా నూతన మంత్రులు కృషి చేయాలని కోరారు. అనంతరం జగిత్యాలకు రాష్ట్ర నూతన మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మొదటి సారి రావడంతో నిర్వహించనున్న సన్మాన సభకు బయలుదేరారు. సీనియర్ నాయకులు పసుల కృష్ణ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల



రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పేట భాస్కర్, రాష్ట్ర నాయకులు వుయ్యాల నర్సయ్య, బలిజ రాజరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొంతం రాజం, మల్లాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడ్పుల నర్సయ్య, మాల మాదిగ కుల సంఘాల అధ్యక్షులు పొట్ట లక్ష్మణ్, శనిగారపు రాజేష్, నాయకులు వుయ్యాల శోభన్, పొట్ట దేవదాస్, చంద్రబాబు, ఎస్ రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వటసావిత్రి పూజలు

**- వటసావిత్రి వ్రతం చేయడం వలన సౌభాగ్యం అందుతుంది అనేది ఆచారం**

**- అధిక సంఖ్యలో మహిళలు మర్రి చెట్టు వద్ద పూజలు - మర్రిచెట్టును త్రిమూర్తుల సంయుక్త స్వరూపంగా భావిస్తారు**

**జగిత్యాల, జూన్ 11,ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని పూరనిపేట లో గల శ్రీ లక్ష్మీ నరసింహస్వామి ఆలయంలో గల మర్రిచెట్టు వద్ద ఆలయ అర్చకులు లక్ష్మీ నరసింహస్వామి ఉపసకులు శ్రీ అరుట్ల పూరణచాంద్రాచారుల వేద పఠనాలతో పూజలు నిర్వహించారు ఈ వటసావిత్రి విశిష్టతను ఆచార్యులు వివరిస్తూ ఈ వ్రతం జ్యేష్ఠ పూర్ణిమనాడు ఆచరిస్తాడు. జ్యేష్ఠ శుద్ధ ద్వాదశి రోజునే ప్రదోషకాలంలో (రజనీముఖం) ఆరంభిస్తారు. కొందరు జ్యేష్ఠ అమావాస్యకు చేస్తారు. స్త్రీలు ఐదవతనాన్ని గొప్పవరంగా భావిస్తారు ఐదవతనాన్ని కాపాడుకోవడానికి అనేక వ్రతాలు, పూజలు చేస్తారు. మంగళ గౌరీ వ్రతం, వరలక్ష్మీ వ్రతం, వటసావిత్రి వ్రతం వంటివి విశేషమైనవి. వీటిలో వటసావిత్రి వ్రతానికో ప్రత్యేకత ఉంది. ఈ వ్రతాన్ని వటవృక్షాన్ని పూజచేయడం ద్వారా జరుపుకుంటారు. వటవృక్షం అనగా మర్రిచెట్టు. భారతీయుల జాతి వృక్షం. మర్రిచెట్టును త్రిమూర్తుల సంయుక్త స్వరూపంగా భావిస్తారు. మర్రిచెట్టు వేళ్ళు బ్రహ్మకు, కాండం విష్ణువుకు కొమ్మలు శివునికి నివాసస్థలాలు. ఈ వ్రతం రోజు సుమంగళులు వటవృక్షాన్ని పసుపు, కుంకుమలతో, అక్షతలతో పూజిస్తారు. వటవృక్షాన్ని పువ్వులతో అలంకరించి, గాజులు మొదలైన అలంకరణ సామాగ్రిని సమర్పించి ధూప, దీప, నైవేద్యాలతో పూజిస్తారు. తరువాత వటవృక్షం చుట్టూ 108 సార్లు ప్రదక్షిణలు చేసేటప్పుడు ముడిప్రత్తి నుండి వడికి తీసిన దారాన్ని వృక్షం చుట్టూ చుట్టుకుంటూ వెళ్తారు. వటవృక్షం యొక్క దీర్ఘాయుర్దాయంతో తమ భర్తల ఆయుష్షును బంధించడమే ఇలా దారం చుట్టడంలోని అంతరార్థంగా కన్పిస్తుంది. జనన మరణాలు కాలం మీద ఆధారపడి వుంటాయి. కాబట్టి కాలాన్ని బంధించే భావనతో ఇలా దారాన్ని చుట్టడం జరుగుతోందని కూడా అనుకోవచ్చు. పూజ పూర్తయ్యాక ప్రతి స్త్రీ, ఐదుగురు సుమంగళుల నొసట బొట్టు పెట్టి గౌరవిస్తుంది. సౌభాగ్యం, సంతానవృద్ధి, సిరి సంపదల కోసం వటసావిత్రి వ్రతాన్ని ఆచరిస్తారు.

## రోళ్ళ వాగు ప్రాజెక్టును సందర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**బీర్ పూర్,జూన్ 11, (ప్రజాజ్యోతి)**

రోళ్ళ వాగు ప్రాజెక్టును రాష్ట్ర ముఖ్య అటవీ శాఖ అధికారులు (పీసీసీఎఫ్) సువర్ణ ఐ ఫ్ స్,శర్వానంద ఐ ఫ్ స్ తో కలిసి సందర్శించిన జగిత్యాల శాసనసభ్యులు సంజయ్ కుమార్ .ఎమ్మెల్యే మాట్లాడుతూ రోళ్ల వాగు ప్రాజెక్టు అటవీశాఖ అనుమతుల కోసం హైదరాబాదులో పిసిసిఎఫ్ అధికారాలను కలిసి ప్రాజెక్టు గేట్లు బిగించాలని వినతిపత్రాన్ని అందజేయగా స్పందించిన అధికారులు వెంటనే రోళ్ల వాగు ప్రాజెక్టును సందర్శించడం అభినందనీయమని అన్నారు. బుధవారం రోజు రోళ్లవాగు ప్రాజెక్టును సందర్శించిన అధికారులు అటవీ శాఖ అనుమతులు మాత్రమే కాకుండా పర్యావరణ అనుమతులు తప్పనిసరి అని తెలియజేశారు ,కవ్వాల్ ఫారెస్ట్ దగ్గరగా ఉన్న రోళ్ల వాగు ప్రాజెక్టులో 800 ఎకరాలకు పైగా అడవి ప్రాంతం ముంపునకు గురవుతున్న సందర్భంగా ఢిల్లీలో ఉన్న అటవీశాఖ కార్యాలయం నుండి అనుమతి తప్పనిసరి అని అధికారులు తెలిపారని,గతంలోనే నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ని కలవడం జరిగిందని వారు కూడా సానుకూలంగా స్పందించి ఢిల్లీలో అటవీ పర్యావరణ శాఖ అనుమతులు వచ్చే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగిందని అన్నారు. ప్రాజెక్టు గేట్ల బిగింపునను తనవంతుగా నిరంతరం కృషి చేస్తున్నానని అధికారులు ఎంపీ సహకారంతో గేట్ల బిగింపు చేస్తానని, బీర్పూర్ మండల ప్రజల మద్దతు కూడా ఉండాలని ఆకాంక్షించారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో డిఫ్ఓ రవి ప్రసాద్, ఇరిగేషన్ అధికారులు నారాయణరెడ్డి చక్రు నాయక్, నాయకులు నరేందర్ ప్రభాకర్ హరీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు

